సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ జడ్జి రమేశ్

హక్కులపై అవగాహన అవసరం

అందోల్, జూలై 23: గ్రామ స్థాయిలో మహిళలకు తమ హక్కులపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ జడ్జి రమేశ్ అన్నారు. మంగళవారం న్యాయసేవాధికార సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అందోల్ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ శక్తి 100 రోజుల ప్రత్యేక సదస్సులో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలకు ఎక్కువగా దగ్గరగా ఉండే శాఖ అంగన్‌వాడీలని.. వారు మహిళా చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన. లింగనిర్ధారణ జరుగకుండా మరింత ఎక్కువగా పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. చట్టాలపై పూర్తి అవగాహన పెంపొందించుకుని మహిళా చట్టాలు, హక్కులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి, సీఐ అనిల్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో ప్రియాంక, ఎంపీడీవో రాజేశ్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.

16 మందికి ఏఎస్సైలుగా ప్రమోషన్

పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు స్టార్ తొడుగుతున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, జూలై 23: జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లు ఏఎస్ఐలుగా ప్రమోషన్ పొందారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు ఎస్పీ చెన్నూరి రూపేశ్ స్టార్లను తొడిగారు. పదోన్నతి పొందిన వారిలో జహీరాబాద్ పట్టణ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జగదీశ్వరయ్య, రామస్వామి, ట్రాన్స్‌కోలో విధులు నిర్వహిస్తున్న నరేందర్ రావు, రాయికోడ్‌లో పనిచేస్తున్న రాజేశ్వర్, పటాన్‌చెరులో పనిచేస్తున్న అశోక్, నాగల్‌గిద్దలో విధులు నిర్వహిస్తున్న భూమయ్య, జహీరాబాద్ గ్రామీణ స్టేషన్‌లో పనిచేస్తున్న జంగయ్య, సంగారెడ్డి డీసీబీలో పనిచేస్తున్న లక్ష్మారెడ్డి, సంగ్రారెడ్డి ట్రాఫిక్ పనిచేస్తున్న హనుమాన్‌గౌడ్, జిన్నారంలో పనిచేస్తున్న ప్రసాద్, ఝరాసంగంలో విధులు నిర్వహిస్తున్న అర్జున్, పటాన్‌చెరు ట్రాఫిక్‌లో పనిచేస్తున్న ప్రభాకర్‌రావు, ఇంటలిజెన్స్‌లో పనిచేస్తున్న మధుసూదన్‌రెడ్డి, జోగిపేటలో విధులు నిర్వహిస్తున్న కేసైథ్, కంగ్టిలో పనిచేస్తున్న ప్రకాశ్‌రావు, హత్నూరాలో విధులు నిర్వహిస్తూ హెడ్‌కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐలుగా ప్రమోషన్ పొందిన వారిని ఎస్పీ అభినందించారు.

పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

ఆట సామగ్రి ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, జూలై 23: పార్కుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ అన్నారు. మంగళవారం ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీసాయినగర్‌కాలనీలో ఉన్న థీమ్ పార్కులో రూ.15లక్షలతో ఏర్పాటు చేయనున్న పిల్లల ఆట సామగ్రికి కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీసాయినగర్‌కాలనీలో బస్తీదర్శన్‌లో భాగంగా పర్యటించిన సమయంలో కాలనీవాసులు పార్కులో పిల్లల ఆట సామగ్రిని ఏర్పాటు చేయించాలని కోరారని తెలిపారు. బల్దియా నిధులు రూ.15 లక్షలతో ఆట సామగ్రిని ఏర్పాటు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకర్‌యాదవ్, రాజ్‌కుమార్, ప్రకాశ్, గోవర్ధన్‌రెడ్డి, వీరిశెట్టి, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

ఎంఎన్ఆర్ చైరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సంగారెడ్డి, జూలై 23: ఎస్పీ చెన్నూరి రూపేశ్ ఆదేశాల మేరకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించడమే లక్ష్యంగా వాహన తనిఖీలు చేపట్టామని రూరల్ ఎస్ఐ వినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎంఎన్ఆర్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేశారు. జిల్లాలో గంజాయి పండించినా, అక్రమ రవాణా చేసినా చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోర్టులో ఉచిత వైద్య శిబిరం

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కోర్టు సిబ్బంది

సంగారెడ్డి, జూలై 23: ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందుబాటులో ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హ్యాపీ హెల్త్‌కేర్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ దవాఖాన వైద్యబృందం సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. న్యాయవాదులు, కోర్టు ఉద్యోగ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సూర్‌రెడ్డి, సభ్యులు అంబరీశ్, రమేశ్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామొద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య, రమాదేవి, వినోద్‌కుమార్, విజయ్‌కుమార్, సంగారెడ్డి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ కార్మికుల పక్షం

కోహీర్, జూలై 23: మండలంలోని వెంకటాపూర్ గ్లోబల్ గ్రీన్ పరిశ్రమతోపాటు కవేలి రాక్‌వూల్(సేయింట్) పరిశ్రమలో భారతీయ మజ్దూర్ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎంఎస్ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రనాథ్, వీర్‌శెట్టి, మొగులయ్య, కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు

బాలలతో పని చేయిస్తున్న ఇద్దరిపై కేసు

రామచంద్రాపురం, జూలై 23: మైనర్ పిల్లలతో పని చేయిస్తున్న ఇద్దరు యజమానులపై ఆర్సీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్‌లో భాగంగా ఇన్‌చార్జి ఎస్సై యాదగిరి, హెచ్‌సీ హరిశంకర్, పీసీలు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్ ఆర్సీపురం డివిజన్‌లోని అశోక్‌నగర్, కాకతీయనగర్ కాలనీల్లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఓ భవన నిర్మాణంలో ఇద్దరు పిల్లలు పని చేస్తున్నారు. వారిని గమనించిన పోలీసులు పని చేయిస్తున్న వారిని విచారించారు. స్కూప్ ఎన్‌జీవో కోఆర్డినేటర్ మానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆ పిల్లలతో పనిచేయిస్తున్న రత్నారామ్, యేసుబాబుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలుష్యం నుంచి కాపాడండి

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఖాజీపల్లి గ్రామస్తులు

కాలుష్య సమస్యను వివరిస్తున్న జేఏసీ చైర్మన్ దండే రమాకాంత్

జిన్నారం, జూలై 23: కాలుష్య సమస్యపై ఖాజీపల్లి, గడ్డపోతారం, కిష్టయ్యపల్లి, అల్లీనగర్, గండిగూడెం గ్రామాలను కాపాడాలని ఖాజీపల్లి జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కాలుష్య సమస్యతో ప్రజలు, గ్రామాలు ఏ విధంగా నష్టపోతున్నాయో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఖాజీపల్లి జేఏసీ చైర్మన్ దండె రమాకాంత్ మీడియాకు వివరించారు. ఇటీవల వర్షాలకు హెటిరో ల్యాబ్స్ నుంచి అక్రమంగా రసాయనాలను విడుదల చేసిన తీరును సాక్షాలతో సహా వివరించారు. రసాయన వ్యర్థాలను జిల్లెల వాగు సంపు నుంచి అక్రమంగా విడుదల చేస్తున్న మోడల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధి శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాజీపల్లి పరిధిలోని సర్వేనంబర్ 181, 182లో అడవిని అభివృద్ధి చేసేందుకు గత ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో ప్రభాస్ పాల్గొని మొక్కలు నాటడమే కాకుండా అడవిని దత్తత తీసుకొని రూ.2కోట్లు ఇచ్చారని, అలాంటి అడవిని, అడవిలో ఉండే జంతువులకు హాని కలిగించేలా ప్రమాదకర రసాయన వ్యర్థాలను, పరిశ్రమలు వదులుతున్న తీరును ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరిశ్రమల సమస్య నుంచి తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలను ఫార్మా సిటీకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఖాజీపల్లి గ్రామ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

'వన మహోత్సవం'లో భాగస్వాములవ్వాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగుపేటలో మొక్క నాటి నీరు పోస్తున్న కలెక్టర్ క్రాంతి

అందోల్, జూలై 23: వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పిలుపునిచ్చారు. మంగళవారం వన మహోత్సవంలో భాగంగా సంగుపేట మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. వర్షాలు బాగా పడుతున్నందున సమయంలోనే జిల్లాకు నిర్దేశించిన టార్గెట్‌ను వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్, ప్రభుత్వ స్థలాలు, పాఠశాలల వద్ద పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పండ్లు, పూల మొక్కలు నాటాలని, రైతులకు ఉపయోగపడే విధంగా ఉద్యానవన, పండ్ల మొక్కలను అందజేయాలన్నారు. నాటిన మొక్కలు సంరక్షించేందుకు జియో ట్యాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అమ్మాయిలు మంచి సంకల్పంతో విద్యావేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కొత్త పరిశోధనలతో రైతులకు మేలైన వంగడాలు అందించి వారికి అండగా ఉండాలని సూచించారు. క్రీడలు స్నేహ పూరిత వాతావరణం కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయన్నారు. ల్యాబ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చెంద్రశేఖర్, డీఆర్డీవో జ్యోతి, ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీధర్‌రావు, ఆర్డీవో పాండు తదితరులు పాల్గొన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయాలి

మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 23: జిల్లాలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జిల్లా సైన్స్ కేంద్రంలో మండల విద్యాధికారులు, నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన అన్ని అకాడమిక్ పనులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించాల్సిన అన్ని సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా విషయక కార్యక్రమాలు, పోషకుల సమావేశాలు, యూనిఫామ్స్‌ను సకాలంలో అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలన్నారు. ఇన్‌స్పైర్ నామినేషన్లను అన్ని పాఠశాలల్లో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులు పూర్తయి అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ చైతన్య కార్యక్రమాల్లో భాగంగా ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు వెంకటేశం, తాజొద్దీన్, అనురాధ, రోజారాణి, మాదవి, డీసీబీ సెక్రెటరీ లింబాజీ, జిల్లా సైన్స్ అధికారి సిధారెడ్డి, మండల విద్యాధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎవరెస్ట్ ఆర్గానెస్ ఫ్యాక్టరీ నుంచి దట్టంగా వస్తున్న పొగ

'ఎవరెస్ట్' అంతా కాలుష్యం!

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- వాయు, జల కాలుష్యంతో మండలవాసుల అవస్థలు

పెద్దగోపులారం చెరువులో కలుస్తున్న ఫ్యాక్టరీ రసాయన వ్యర్థాలు

మునిపల్లి, జూలై 23: కాసులు మీకు.. కష్టాలు మాకా అని మండల పరిధిలోని పెద్దగోపులారం గ్రామ శివారులోని ఎవరెస్ట్ ఆర్గానెస్ ఫ్యాక్టరీ నిర్వహణపై స్థానికులు దుమ్మెత్తిపోస్తున్నారు. ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఫ్యాక్టరీపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సదాశివపేట మండల పరిధిలోని ఆరూర్ గ్రామ శివారులో ఎవరెస్ట్ ఆర్గానెస్ ఫ్యాక్టరీ ఉన్నప్పటికీ ఇబ్బందులు మాత్రం మునిపల్లి మండల వాసులే పడుతున్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్దగోపులారం గ్రామ శివారులో పొలం పనులకు వెళ్తే ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసనను భరించలేకపోతున్నామని రైతులు, రైతు కూలీలు వాపోతున్నారు. ఫ్యాక్టరీ నుంచి వచ్చే రసాయనాలను ఫ్యాక్టరీ యాజమాన్యం ఫ్యాక్టరీ వెనుకల కాల్వ తీసి గోపులారం గ్రామ శివారులోని లక్ష్మీనారాయణ చెరువులోకి విడుదల చేస్తున్నదని ఆరోపిస్తున్నారు. ఆ చెరువులో పశువులకు నీళ్లు తాగేందుకు పుష్కలంగా నీరు ఉన్నా నీరు కలుషితం కావడంతో రైతులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇంత జరుగుతున్నా అధికారులు ఫ్యాక్టరీపై చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనీ కలెక్టర్ స్పందించి సంబంధిత పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దత్తాచల క్షేత్రంలో రంజీ క్రికెటర్

దత్తాచల క్షేత్రంలో పూజలు చేస్తున్న క్రికెటర్ నాగేందర్

హత్నూర, జూలై 23: మండల కేంద్రమైన హత్నూరలో మంగళవారం ఇండియన్ క్రికెటర్ నాగేందర్ పర్యటించినట్లు ఎంపీడీవో శంకర్ తెలిపారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ రంజీ టోర్నమెంట్ క్రికెటర్ నాగేందర్ హత్నూరలో పర్యటించి ప్రభుత్వ పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం, క్రీడా ప్రాంగణం, ప్రకృతివనం పరిశీలించారు. అనంతరం మాధుర గ్రామ శివారులోని దత్తాచల క్షేత్రంలో పూజలు చేశారు.

వ్యాధులతో జాగ్రత్త

న్యాల్‌కల్, జూలై 23: వానకాలంలో సోకే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని మిర్జాపూర్(బి) ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నృపేన్ చక్రవర్తి అన్నారు. మంగళవారం మండలంలోని హుద్నూర్ గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాల్లో నీరుర నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. క్లోరినేషన్ చేసిన నీటినే తాగాలని, నీటిని కాచి వడగట్టి తాగితే మంచిదన్నారు. పిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్యామల, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ కార్మికుల పక్షం

కోహీర్, జూలై 23: మండలంలోని వెంకటాపూర్ గ్లోబల్ గ్రీన్ పరిశ్రమతోపాటు కవేలి రాక్‌వూల్(సేయింట్) పరిశ్రమలో భారతీయ మజ్దూర్ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎంఎస్ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రనాథ్, వీర్‌శెట్టి, మొగులయ్య, కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

బొల్లారం, జూలై 23: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీరప్ప బస్తీలో పలు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోయారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. కాలనీలో నాలుగు బోరు మోటర్లు పనిచేయడం లేదని, దీంతో నీటి సమస్య తలెత్తిందన్నారు. వర్షాలకు మట్టి రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా గుర్తించి సమస్యలను పరిష్కరించాలని బస్తీవాసులు కోరుతున్నారు.

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

కోహీర్ తహసీల్దార్‌ను వినతిపత్రం ఇస్తున్న ఓబీసీ కార్యవర్గ సభ్యులు

వినతిపత్రం అందజేత

కోహీర్, జూలై 23: ఎన్నికల సందర్భంగా బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిష్టయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కోహీర్‌లో తహసీల్దార్ బాలశంకర్‌కు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. మత్స్య సంఘాలకు చేప పిల్లలను పంపిణీ చేయకుండా రూ.100 కోట్ల అవినీతికి తెరలేపారని ఆరోపించారు.

న్యాల్‌కల్, జూలై 23: కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శివా జీరావుపాటిల్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన న్యాల్‌కల్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలులో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. బీసీ యువతకు చిరు వ్యాపారాలు, ఉన్నత విద్యకు పూచీకత్తు లేకుండా రూ.10 లక్షలు ఇస్తామన్నా హామీ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఓంకార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు అరవింద్ చౌహాన్, నాయకులు గుండయ్యస్వామి, సంగమేశ్వర్, సచిన్, సంగమేశ్వర్, బాలజీ పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి

జహీరాబాద్ దవాఖానలో ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కోహీర్, జూలై 23: దవాఖానలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలల వేతనాలు సకాలంలో చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ఏరియా దవాఖానలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలల నుంచి వేతనాలు అందించకపోవడంతో తమ కుటుంబాలను ఎలా పోషించుకుంటారని నిలదీశారు. వెంటనే మూడు నెలల వేతనాలను మంజూరు చేయాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు.

'పని చేస్తున్నా జీతాలివ్వడం లేదు'

గుమ్మడిదల, జూలై 23: నెలలుగా పంచాయతీ అధికారులు తమకు జీతాలు ఇవ్వడం లేదు కాని పనిమాత్రం చేయించుకుంటున్నారని పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండలంలోని బొంతపల్లిలో పంచాయతీ కార్మికులు కొన్ని నెలలుగా పని చేస్తున్నా తమకు జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తమకు జీతాలు ఇవ్వాలని కోరారు.

మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలి

న్యాల్‌కల్, జూలై 23: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, కార్యదర్శులను మండల అభివృద్ధి అధికారి సురేశ్ ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎంపీపీ సమావేశ మందిరంలో మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో మొక్కలు నాటేందుకు అనుకులంగా ఉంటుందన్నారు. మండలంలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలన్నారు. సమావేశంలో ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 23: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 25న గురువారం ఉదయం 10.30 గంటలకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు డీఆర్డీవో గీత మంగళవారం ప్రకటనలో తెలిపారు. రెండు ప్రైవేటు కంపనీల్లో పని చేసేందుకు ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, 18 నుంచి 28 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో జరిగే జాబ్‌మేళాకు విద్యార్హత సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని సూచించారు. వరుణ్ మోటార్స్‌లో 260 ఖాళీలు, పెబ్స్ పెన్నార్‌లో 40 ఖాళీలను భర్తీ చేయనున్నట్టు వెల్లడించారు.

ఎస్ఐకి సన్మానం

ఎస్ఐ కృష్ణయ్యకు సన్మానిస్తున్న ఎన్కపల్లి గ్రామస్తులు

రాయికోడ్, జూలై 23: నూతన పోలీస్ చట్టంపై అవగాహన కల్పించాలని కాంగ్రెస్ మండల బూత్ లెవల్ కన్వీనర్ మంగలి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో చట్టాలపై అవగాహన లేకపోవడంతో క్షణికావేశంతో కొందరు తప్పుతో వలో వెళ్తున్నారన్నారు. అందుకే చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈయన వెంట బస్వరాజుపాటిల్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ముసిపల్లి, జూలై 23: అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందిన ఫొటోగ్రాఫర్ కుటుంబానికి మండలంలోని ఫొటో గ్రాఫర్ల సంఘం అండగా నిలిచింది. ముసిపల్లి గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ రమేశ్ కుటుంబానికి మంగళవారం రూ.25వేలు ఆర్థికసాయం అందజేసినట్లు ముసిపల్లి మండల ఫొటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు వెంకటేశంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అండగ నిలుస్తుందన్నారు.

శిలాఫలకం.. కలిగేనా మోక్షం

నాగల్‌గిద్ద, జూలై 23: మండలంలోని ఏస్గి గ్రామంలో రూ.4.54 లక్షలతో నూత న చెరువు నిర్మాణానికి నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసినా పనులు ముందుకు సాగలేదు. చెరువు నిర్మాణానికి ఐదెకరాలు కేటాయించారని, చెరువు నిర్మాణం పూర్తయితే బీడు భూములు సస్యశ్యామలం